స్వతానందపరిపూర్ణబో

నెల్లూరుజిల్లా కావలితాలూకా అనంతపురం గ్రామ

శ్రీమదఖండాతీత అచల గురుసార్వభౌ:

గుంపర్లపాటి వెంకటాచార్యులవారి శిష్యులు లేప

ప్రత్తిపాటి సూరయ్యగారి సుధర

శితమ్మగారి

రచియింపంబడి

బాపట్లతాలూకా నిదుబ్రోలు గ్రా

అనుమాలశెట్టి రంగయ్య,ముమ్మ:

ప్రకటింపఁబడి

రజత మ:

Copyright.

గురుపీఠిక.

శ్రీమదఖండ సచ్చిదానందాతీత అచలపరిపూర్ణ శ్రీనిజగురు సార్వభౌములైన శ్రీ అనుములుకొండ చెరుకూరి శివరామ ధీక్షితులువారున్ను వారికి శిష్యులు నూతక్కి సుబ్బయాచారిగారున్ను వారికిశిష్యులు నూతక్కివీరభద్రయాచార్యులుగారున్ను వారికి శిష్యులు గుంపర్లపాటి వెంకటాచార్యులుగారున్ను వారికి శిష్యులు ప్రత్తిపాటి సూరయ్యగారున్ను వానికి పత్ని పరమసాధ్వీలలామయగు సీతమ్మగారిచే రచియింపబడి ఆమెకు ప్రియశిష్యులగు అనుమాలశెట్టి రంగయ్యగారున్ను ముమ్మలనేని బూదెమ్మగారున్ను వీరల ద్రవ్యసహాయముచే అచ్చునొత్తించి ప్రచురింపబడియె.

శ్రీ గురుభ్యో నమః.

అద్వైతానందపరిపూర్ణబోధిని

విఘ్నస్తవము.

క॥ అందముగా ధారంబున । పొందుగ దళములును నాల్గు వళపసలుండఁగ । ముందుగ విఘ్నేశ్వరునకు వందనములు జేతు నంద మానందముగాఁ॥

అంబస్తవము.

క॥ బ్రహ్మరాణివంచు । భేదమించుగలేక । సందియంబు నొదలి । సర్వసంగ । త్యాగియైన నాదు । మాంధ్యబుద్ధుల డంచి మంచిత్రోవజూపుమమ్మ తల్లీ॥

గురుస్తవము.

క॥ పరమోద్ధారకుడని నే । నరయంగా నమ్మియున్నవాఁడ మహాత్మా । వెరపేల నన్నుబ్రోవను । వెరువక రక్షించు మయ్య । వెంకటచార్యా॥

క॥ నిరతము సద్గురుమహిమయు ననవరతము గోరుచుండు
అవనిలో యిపుడుఁ స్థిరమైన బోధగఁ గొని పరమిదియని
ప్రత్తిపాటి సీతమ్మయు బల్కెఁ॥

క॥ సాంఖ్యతారక అమనస్కసాధ నెరిగి ముఖ్యముగ పూర్ణ
పరిపూర్ణ ముద్ర దెలసి అఘములన్నిటిని బాప నీతావు నిలచి నిక్క
ముగ వెల్లడిస్తి నీపొత్తమంత్రా॥

సభాస్తవము

క॥ పెద్దలకు నేను భృత్యుఁడ ఒద్దికతో తప్పులున్న ఒప్పు
లుగాఁగఁ దిద్దుఁడీ కరుణారసమున ముద్దుపలుకులనుచు దలచి
ముదమారంగఁ॥

క॥ బాలుండు ప్రాకనేరక నేలంబడి యేడ్చుచున్న నెరి
తలిదండ్రుల్ లాలించి చేరదీసినపోలిక యీకృతిని వృద్ధిపొం
దింపుడోగిఁ॥

క॥ తప్పులయునకను యువికదు ఒప్పులుగా జూచిమీరు
మెలగుదురంచుఁ జెప్పితినిడ వినయంబున మెప్పులు వడయు
టకుగాదు మృదుమధురముగాఁ॥ గావున

ఓ వివేకాత్ములారా! యీఅద్వైతానంద పరిపూర్ణ
బోధినియను ఆంధ్రపంచీకరణ అచలగ్రంథమును వ్రాయబూని
నాఁడ గావున మీబుడుతలతోపాటు నఁ జేర్చుకొని యిందలి
జేరిన ప్రాయోపశబ్దంబులఁ సవరించి నన్ను కృతార్థత
చేయుదురని యెన్నోభంగుల ప్రార్థించుచున్నాఁడ గటాక్షింపుడు

ఓం మద్గురుభ్యోనమః

సాంఖ్య గ్రంథప్రారంభము

శ్లో॥ హ్రాంకార వదనా దేవి వాయకార భుజద్వయం
సికారం దేహమధ్యంచ నమకార పదద్వయం
మ కారం బ్రహ్మరూపంచ వకారం విష్ణురూపకం శికారం
సదాశివేరూపం యిత్యేతేర్యధి దేవతాః॥ అన్నట్లు

అనాది నిర్వికల్ప పరబ్రహ్మమునందు అవ్యక్తతమసియైన మూలప్రకృతి వ్యాపించి యున్నందున సంకల్పరూపముగా నొకమహాతత్వము బుట్టినది. ఆమహాతత్వము యొక్క అధిష్టాన సత్తావలన మహదహంకారము గలిగినది. ఆమహదహంకారమునందు త్రిగుణాత్మకమైన మాయగలిగినది. ఆ మాయయందు తన్నిజాంశమైన ఈశ్వరుడు ప్రతిఫలించి మాయచే -పరబ్రహ్మమయ్యెను.

ఆ మాయాపరబ్రహ్మమునందు అకార ఉకార మకారంబులనెడి మూడు మాతృకలు జన్మించినవి. అందు అకారంబున బ్రహ్మపుట్టి సత్వగుణయుక్తుండై జగత్తుకు సృష్టి కారకుడాయెను—ఉకారంబున విష్ణువుపుట్టి రజోగుణయుక్తుండై లోమునకు పోషణకర్తాయెను. మకారంబున యీశ్వరుండు బుట్టి తమోగుణయుక్తుండై సకలలోకములకెల్ల లయ కారకుడాయెను. తన్మాలయమునందే ప్రణమస్వరూపంబైన హ్రీంకారమునందు శబ్ద తన్మాత్రలవలన ఆకాశముగలిగెను. స్పర్శ

తన్మాత్రలవలన వాయువుగలిగెను. రూపతన్మాత్రలవలన అగ్ని గల్గెను. రసతన్మాత్రలవలన జలముగలిగెను. గంధతన్మాత్రలవలన భూమిగలిగెను. ఆయాభూమియందు ఓషధులుగలిగెను. ఓషధులయందు అన్నము గలిగెను. అన్నమునందు శుక్లశోణితములు గలిగెను. ఆశుక్లశోణితద్వారా నర మృగ పక్షి స్థావరజంగమాదులుగలిగెను. ఆ యీ యెనుబదినాలుగులక్షల జంతుజాలసంబంధ పాంచభౌతిక యీ ఘటసముదాయము యిరువదియైదు తత్వంబులాయెను. అదియెట్లనగా శబ్ద స్పర్శ రూప రస గంధంబులు ౫ న్నూ—శ్రోత్రత్వక్చక్షు జిహ్వాఘ్రాణంబులు ౫ న్నూ—మనోవాక్పాణి పాదపాయువస్థలు ౫ న్నూ ప్రాణాపాన వ్యానోదానసమానములు ౫ న్నూ పృథ్వి ఆపస్తేజోవాయు ఆకాశములనుగల్పుకొని యిరువదియైదు తత్వంబులై భూతపంచక దశప్రాణ సముదాయంబైన కృత్యంబులక భోగరాగాదులు మరచితివేని యిరువదియారవ తత్వంబగు నీవు అయి త్రికూటస్థాన జ్యోతిస్స్వరూపదర్శనుడవై ప్రణవోచ్చారణ ఘోషాజలార్ణవంబున స్నానంబుగావించి ప్రకృతిద్వయా దోషరహితంబులు వర్జించి నేత్రాంజలిక ఏకదీక్షాపరుండవై నిత్యసంకీర్తనంబును దేహాభిమానరహితుండవైతివేని యిరువదియేడవతత్వము నీవైనీవే అనుమానరహితుండవై ప్రపంచకంబువీడి ఉన్నచోటగానక ఐక్యానుభవంబుజెంది సుమతి భోధించుమార్గంబున అనగా తన సంతోషమే స్వర్గమన్నట్లు యూహించబడిన బ్రహ్మవిద్యాదర్పణగ్రంథంబున నిరూ

మించిన భావాభావ భిన్నాభిన్నంబులలో మొదటి సాంఖ్యభావంబును సమానవ్యానమై ముగిసెడు ఉక్షింబరుడను పరమానందంబు జెందును. అట్లుచరించని మానవునిచరిత్రమెట్లంటే.

శ్లో॥ యేర్చి యెదర్చి గొప్పలగు యెర్రనిపూవుల బూరుగంబు దారాచిలుకద్ది జూచి మధురంబు ఫలంబని యాశనొందగా కాచినకాయయుదా పగిలి గాలివశంబున దూదిరేగగా జూచి నిరాశతోజనినచొప్పున నట్టివి నాశయించినద అన్నట్లుగాదుగనుక,

కీర్తన ఏక తాళము-దేవగాంధారి.

(1) కోరిపేడితిదెల్పుమయ్యా-నిన్నూ పూరాకేబోనివ్వాన య్యా ఉత్తామాటలచేతా-గుర్తేలనిలచూను-జంటాజేరవలేనూ యింకైనజేరూమూ-మొదటసత్యముకొరకువర్తించు-తర్వాత దేహాస్తితిని జూచుటకెట్లో యోచించు-ఆయిక్యంబునొంది-అంతరంగమునందు సాధించు-మదినికుంభించు-అంత్యమున మొదటనున్నిడుచు-చింతలన్ని చికాకుబరపుచు-వంచనయు లేకుండ-సర్వమఖండమని-ప్రార్థింపుచుంటిని॥కోరి॥

(2)— యేనూగా నెక్కించగలవా- నాకూ హేమ్యాగతి జూపించాలేవా-చిత్తాముచ్చటనిలపు-తత్తారపడబోకు సత్యాము న్నను నిత్యా విభవంబుజతుగూనూ-త్రివిధపాప్రసాదంబుభుజియించు-తర్వాత త్రివిధాముద్రలను యోచించి గమనించు-పిమ్మటను ప్రణవానాదమును చెవులార గమనించు-మాటిక

మాటిక్కి ముద్రియందున లక్ష్యమునుయుంచు-పరిశోధించు-
కాంత్త్రపై ప్రేమగన్నొచు కన్నతెర్రగసేయజూచుచు-పడుకోం
డలుఎక్కి నావల కీలుదెల్ప నుపాయమడిగి తె॥కోరి॥

సారేసారెకు బలుకావేమీ । నేనూ సాహసించినఫల
ముయేమీ । సారేకునూ సహస్రారమందున జేరి । తీరికగా
నాదంబూనవినుచూను । చేరి పక్షులరెంటి చేబట్టి । తరువాత
పర్వము లాగ్రమందున పూర్గ్రముగగొట్టి పిమ్మటను ముద్రలో
రేచపూరక కుంభకముగొట్టి । మదిని నిలబెట్టి । నచటజూడగ
సూర్యచంద్రా । ఆధిపతి నక్షత్రమండల । గంగమొదలుగ
లింగములు మనయంగమందున సంగమాసట॥కోరి॥

తన వస్త్వును జూడావలెనూ-తాను తానాసిగుర్తించావ
లెను-లీలాద్వైయుక్త । కెంపునుజూచి జంకాకు సంకోజమేలా
సద్గురు దర్శనంబాదె । మొదటి భృత్యతచేతపరీక్షించే । త
ర్వాత శక్తికిదగినమట్టుకు గృహముగల్పించె । పిమ్మటను పెద్ద
లయందు మిక్కుటమెనగురియుంచె । పరియాసిపించె । ఘనుకు
గుంపర్లపాటి వెంకటచార్యవర్యులపాదమూన । సత్తిపాటి శీత
మ్మ హృత్పంకజంబున ప్రస్తుతించెను॥కోరి॥
ఎందుకనగా.

గీ॥కన్నులుమూసి నాదమిని- గాంచి త్రికోణ గృహాంత
రంబులో - పన్నుపుదిడ్డిదారి- జలజంబుల నిచ్చెనలెక్కి- మిం
టిపై- వెన్నెలరాయుగాంచి- నిధివేళలయందున- నీవు తాను

మైయున్న- ఉపదేశమంచు- భువినెన్నదురయ్య విచారులీ ద్యోదర్గ యట్లంటే.

మహారాజశ్రీ- సహస్రారపుతాలూకా- కాయాపురీ-మేజ్స్త్రేటువారి- దివ్యసముఖమునకు- విన్నపములు—

ఫిర్యాది- సజ్జరోగ్గిలపాలెం- దివాంధం వుళ్ళక్కయ్య-సుద్దయులు- సప్తవ్యసనంబులు- ఆత్మరాఘవపురం- అయ్యాయీ నెల- ఒకటి- ఆరుమూడుతారీఖున- ఫిర్యాదిఅయిన నేను-జాతాశౌచములులేని పల్లెకువెళ్ళి- మాతండ్రిగారచ్చటుండగా-మాట్లాడి- కామక్రోధలోభ- మోహ- మద- మాత్సర్యము లనెడు- మా అన్నదమ్ములందరము కలసుకొని అచ్చటనుంచి బయలుదేరి మాతండ్రిగారితో మాట్లాడుతూ- త్రికూటస్థానము- జేరియుంటిమి.

గీ॥పుణ్య పాపఫలంబులు-పూర్ణముగను-స్వర్గ నరకంబులందు నిరర్గళముగ- యాతనాకృతి-అనుభవమైన పిదప మింటనుందురు-యువ్వరికంటబడక అన్నట్లు

అదిపెద్ద బస్తీ అవుటచేతను-అచ్చట నివసించుదమనే-కుతూహలము గలిగి- మేమందరము- ఒక్కమ్మాటాలించుకొని-ధిట్టముగా-స్పష్టమైన-శల్యసముదాయంపు గోడలున్నా-రక్త స్వేతచర్మాంశమునను- నేతయిల్లును తయారు చేయించుకొని- అచ్చట నివాసముంటిమి- ఖేసు జరిగెడు రాత్రి

గీ॥ సూదికంత్రాయినంటిన సూదిమాట్కి - తమ్మినెచ్చెలి
వరమున-దగిలికొనగ- మేఘమండలమందు- మిహిరుడంత-
వర్షధారలవెంబడి- వసుధబడును అన్నట్లు

యిరువైఒక్క-వెయ్యాఆర్నూరు- అహాపికాస్త్రీలెక్క గలసంతకు పూఅన్నదమ్ములందరచ్చోటికి జనిరి-అంతనేను- యీషణత్రయముల నెతిలుపులనుబిగించి-ఓంకారస్వరూపుడై న- మా తండ్రిగారితో మాట్లాడుతూ పరుండి యుండగా- నాటి దినము- నేను సుషుప్తావస్థనుజెందియున్న-లింగోద్భవకాలంబున సప్త వ్యసనంబులనే-యేడుగురు ముద్దాయీలువచ్చి-

గీ॥ పిదప సస్యంబులోపల నొదిగియుండి - అన్నరూపంబు
దాల్చి-తన్నారగించు- మర్త్యదేహంబులందున- మగుడసొచ్చి-
వీర్యరూపంబుననే- నటువృద్ధిజెందె అన్నట్లు

అన్యాయముగా-మాగృహమందు ప్రవేశించి-అంతఃకరణ- చతుష్టయ- సంపత్తియనెడు- సొమ్ముంతయూ దోచుకొని పోయి- అష్టమదములనే- క్రలతో కొట్టి- నవద్వారంబులు దెరచి- బారిపోయిరి-

అంత్త పంచభూతాత్మకమైన నేను దశప్రాణయుక్తమై మెల్లగా వెంబడిబడినను వారుచిక్కనవారుకారు అప్పుడాధారమనియెడు గ్రామమునసబుగారికిచెప్పి రిపోర్టువ్రాయించి స్వాధిష్టానియెడు రెండవనెంబరు బీటుబంట్రోతుద్వారా తమసన్నిధికంపించి మణిపూరకంబను మరుదినమేవచ్చి ఖుద్దున చార్జిని వ్రాయించి దాఖల్ జేసుకొంటిని ఎట్లన్న

మ॥ మనశిజత్రృష్ణ చేతనొక మానవనాథుడు డస్సియేగుచో-
వనరుహాగ్రింధిగన్పడగవాడు- పరోవర మొక్క- డేచలీయన-వది
దెల్పెను నీజతికావలనుప్పు వీధి అందులో ఘనవిబండాంధకార
మగు-చక్క-ని తోవనతిక్రమింప కుందనమగు మెట్లమధ్య నొక
దైవత రాజసిలాపధంబునున్ దాటిన తుద మెట్టయున్న ఁ అచ్చట
నొక శంకముకద్దు అందుపై నునికియు గల్గి రాజు మహాదోన్న
తుడై పిలశిల్లు నీ వాతని కడకేగినక-అమృత దాన మొసం
గును వేగమేగు నీమనశిజత్రృష్ణతీరునని మానిని బల్కెను మాన
వేంద్రుతోక అన్నట్లు

అంత్త మీ రాచార్జీనీ జూచుకొని అనాహత శక్తుక
కలెక్టరుధొరవారికి రిఫరుజేసినట్లు దెలసినది. విశుద్ధమైనమనస్సు
చేతను ఆజ్ఞేయభాగమం దుండబడిన సహస్రారపు బోనుయం
దెక్కి స్వభావమును జెప్పుకుంటిని గావున ఎట్లనగా

గీ॥ సూతజలంబులోన పదినూరుశిరస్సుల యొద్దుమేయుగా
కొతినిపిల్లిబట్టెనని కొమ్ములగాడిద కేకవేయుగా నాతిపయోద
రంబుపయి నల్లని వెన్నెల మించికాయగా భూతలనాధ యేను
గకు సింగముబుట్టె యిదేమిచోద్యమో॥ అన్నట్లు

కేకరవారు న్యాపార్ధనాలించి పదరు ముద్దయిలకు
శిక్షనువిధించి ఫిర్యాధికి అయ్యె నిద్రాభంగసొమ్మును యిప్పించ
గలందులకై తమయొక్క- ఘనమునుగురించి మిక్కి-లిగా
ప్రార్థింపుచున్నాడను. దివ్యచిత్తమునకు తేవయును

ఇందుక-సాక్షులు— యిల్లుకురిసె వానబొరిసె కప్పరనె

కీర్తన ఆదితాళము

ఆగమగుణనిధి వినుమా-గురుడానందలాడుట గనుమా దేవుడానందలాడుట గనుమా-శివయోగిసమాధికి నడుమా వాడుండేగే ధ్రువచిత్తుసుమా॥ఆగ॥మూడు మొనలదొక కొండా ముమ్మూర్తులు అందాయుండా-పైజోడుదృష్టి చెడకుండా-నొక జ్యోతిరూపమైయుండా॥ ఆగమ॥

కమలమువంటిది కోటా-పెద్దాలుదిగే బాటా-సుద్దాలుయేటికి నోటా-ముద్దాగబల్కుము మాటా॥ ఆగమ॥

యిరువదియొక్కటి మెయ్యా-నొక మట్లాదిటుగు కనుముయ్యా-తుదకెట్లాల బోవునో గొయ్యా-మనకేమిలేను నోర్ మూయ్యా॥ ఆగమ॥

తెలివిగ అనంతపురమూ వెంకటాచారిసాధమ్మా పలుమారుజూడపావనమూ। పాపంబుబాసునూ గనుమా॥ ఆగమ॥ ఎట్టన్న

శ్లో॥ మత్కృత్యాంనది సంయుక్తం-విచార ఫలసంయుతం-
గోపత్నిసింధు సంయుక్తం-గ్రామమార్ణంతు-భక్షణం-.

అనుసట్టు దేవీషడంగమందు శ్లోకం

శ్లో॥ ఓంకారవదనా దేవీ। వాయుకారభుజద్వయం! శికారం
దేహమధ్యంచ వమకారపదద్వయం॥

మకారం బ్రహ్మరూపంచ। వకారంవిష్ణురూపకం। శికా

రం శివరూపంతు| వకారం ఈశ్వరంతథా| యకారం సదాశివే రూపం| ఇత్యయితేర్యధిదేవతా॥ అన్నట్లు

సోహంహంసో| అనునది| అజపగాయత్రి. యీఉత్త బట్టబయలు యేమీలేదనుట.

పంచాక్షరీ యతీశ్వర్లు జంపించుటకు యోగ్యమైనది. శోడశాక్షరి కలలోదోచే శరీరములు యేలాగో ఆలాగనుట.

ఉపనిషత్ వాక్యములు.

శ్లో॥ అయం వ్యర్థబాహ్యాం కోపీనభవతి॥ ఇందుక్కు అర్థము.

నేను దృశ్యపరిమాణముగల యీప్రపంచము యేదిన్ని కాదనుట

మూలాభావ మిదంజ్ఞాతుం నశరీరం నమస్థిచ॥ అన్నట్లు యీ మూలములేని శరీరము యేమీలేదనుట.

పంచదశాక్షరి.

శ్లో॥ స్వప్నేప్రతీయమాన శరీరాణియథాతథా॥

స్వప్నమునందు గలిగెడి సీటెచిహ్నములు యెట్లాలేవో యీ మానవ శరీరములు అట్లాలేవని భావము.

ఆనందఋషులువారు చెప్పియున్న-ఉపనిషద్వాక్యములలో- ద్వాదశి- షోడసి- పంచదశి యీమూడక్షరములు కలయని అర్థమిచ్చుచున్నవి.

శ్లో॥ ఏతత్ మిధ్య - శ్రద్ధవిద్యు తై.. కించన్నాస్తి

అనగా - యీ తనువులో గూడా - సర్వంమిధ్యయనియు శుద్ధమైన - నిర్భయులనియు - భావము

శ్లో॥ నిర్మూలం తథాజ్ఞాతుం - నశరీరం నాస్తి కేవలం

అన్నట్లు— మూలము లేనట్టియూ - అప్పుడుజ్ఞానమును గుర్తెరుగునట్టియూ - సూక్ష్మశరీరము గూడా నశించేదేవని భావము.

శ్లో॥ కర్పూరద్వీప సంయోగ్యం అనగా

కర్పూరమును ముట్టించినప్పుడు - దానికళను నశించి ద్వీపకళ ఎట్లగునో - అప్పుడట్లే దానిని - ఆపోజ్యోతియనియూ పరబ్రహ్మమనియూ - పరిపూర్ణంబనియూ అఖండమనియూ అచలంబనియూ - సచ్చిదానందమనియూ - అనాదినిర్వికల్ప పరబ్రహ్మమనియూ - అర్థమిచ్చుచున్నది. యెందుకనగా

గౌరీపంచాక్షరీ - గం - గౌర్యైనమః - యిది పుణ్యాంగనలుజపించుటకు యోగ్యమైనది - యీమంత్రము చేతను - సావిత్రి భర్తను పునర్జీవితుని జేసి - తాను సదాసుమంగళియైనదిగదా -

రామషడాక్షరి

రాం రామాయైనమః - ఇది సకలసుజన బృందములకూ స్మరణార్థమైనది - యీమంత్రము కబీర్ యనుగ్రహ

మున రామదాసుగారు తెలిసికొని కృతార్థుడైనారుగదా- రామతారకము- శ్రీరామరామరామేతీ- రమేరామమనోరమే- సహస్రనామతత్తుల్యం- రామనామవరాననె- అన్నందుకు- ఇదిన్ని- సర్వదాపరనార్హమైనది- యీమంత్రము పరమేశ్వరుడు- పార్వతికి- ఉపదేశించినవిధంబు అష్టాక్షరి- ఓం నమోనారాయణాయా- అనునీమంత్రము- నారదుండు లీలావతికి- యుపదేశించెను- సమయంబున- గర్భస్థుడైయున్న- ప్రహ్లాదుండు- గ్రహించి- భగవంతుని దర్శించి- కృతార్థుడైనారుగదా గావున- ఓ వివేకాత్ములారా ఇదిసర్వజనాభీష్టకరంబగునటుల- సులభమై యుండు- నియామితచిత్తాత్ములకు- స్వానస్వరూప ఐక్యానుభవంబుబొందెదరు- సత్యజ్ఞానఅనంత బ్రహ్మమను శృతి నియామికుండవై- భోగరాగాదులు మరచి- విదళితానంద పావనాశుండవై శృతి—

సజ్జనో- సజ్జనస్మిళేతో-చందనస్మే కర్పూర్ । దుర్జంన్సే దుర్జనస్నిళేతో- భంగమేధత్తూర్ — అనురీతినిబట్టి-యోగ్యమైనస్నేహమును-సంపాదించుకున్న యెడల అందనిపదవికి జేరుదురని భావము గనుక

సాంఖ్యభావంబు సర్వంబుసూ సంపూర్ణముగాముగిసినదిగాన తారకవృత్తాంతము విస్తరించెదను.

తారకవృత్తాంతము

షణ్ముఖీముద్ర-బ్రహ్మాసనము

సీ॥ పాదంబులను వంచి-పాదంబులు యడంచి-పాదంబు సగము కేసరియు బుచ్చి వేళ్ళను కర్ణంబులందున జొరబెట్టి-చాళ్ళలో ఓంకారసరణిజుట్టి-కళ్ళలో వేళ్ళను- వెలిలోకి బిగదిశి- తానునాశికతుదను గద్దెజేరి-మనసులో మనసును- మాయనుజొరనీక- దిమ్మరివిలె దాను- దిరుగుచుండు గీ॥ పట్టి కట్టడి గట్టిగా నిక్కనయుడ- షణ్ముఖీముద్ర యనబడు ధరణి లోన- మాయా నశియించి-మహాతత్వమరుగు జేరి- క్రీడవిహరింత్రు క్రిష్ణుని కీర్తనమునా

శాంభవీముద్ర- పద్మాసనం

సీ॥ పద్మాసనంబున పాదముల్ బిగబట్టి-చేతులంగుష్టముల్ చిక్కబట్టి- నేత్రంబు లర్ధగా నిక్కనాశికతుదను నమశివాయను జపము నిక్కముగను- దేహంబుహాత్తించి- ధీరుడై నిరువది-నొక వెయ్యిఆర్నూరు జపము నెంచి లోకంబు వర్జించి లోనెల తను గూర్చి - బాకులాడక బరీక్షించవలయూ॥ గీ॥ నిట్లు జేశిన మనుజుండు నిక్కముగను- చక్క నార్నూరు హంసతో సరణి గలశి-ముఖ్యమైయున్న మోక్షంబులో మునింగి-తిక్కపడిబోయి చక్కని తోవ జేరుగా॥

ఖేచరీముద్ర- కుక్కుటాసనము

సీ॥ కాళ్ళు మెలికలు వేశి- వ్రేళ్ళు ముడ్డికిత్రోశి- హ్రాదయంబు [illegible] నూగవలము-కండ్లుసన్నగ జేశి తూండ్లుతిన్నగద్రోశి-

నభిమానరహితుడై నుండవలయు- ఆర్యారు హంసలోగలశి లోకంబున-నంటినంటక నాటలాడవలయు- శివశివాయను జపము చిద్రూపమున జేశి - చతురాశ్రంబులో జేరవలయు- గీ॥ జేరి జన్మవిముక్తిని జేయవలయు- కూరిమిగ కుంభిణీధవు-గొలువవలయు- హంసలనుగాంచి- హింసవర్జింపవలయు- మోక్షమును జెదుమార్గాన మురుగవలయు.

భూచరీముద్ర-శుద్ధ్యాసనము

సీ॥ మోకాళ్ళు మెలవైచి-మోచేతులనువంచి-వేళ్ళచేదవడలునదిమిపట్టి- ఓంకారమునుజుట్టి ఖీంకారమునుబట్టి- వరుసమెట్లను వత్తి నెక్కబెట్టి- కనుజూపుగీటించి కాలునిబరిమార్చి-యానందమయుడవై -నొడలుదట్టి కాయంబుకథయని -కన్నానగనిపెట్టి-తిన్నని సన్నంపు దిడ్డిజుట్టి గీ॥ బాకులాడినభావంబు భరతమహిమ- తేకువై యున్న తత్వంబు- తిన్ననగును - వన్నెచిన్నెలుపదలి నావనజనాభుపదములందున జేరెదరు-ప్రజలు మిగుల

మధ్యాసనము ద- మహాధ్యాసనము—

సీ॥ మోకాళ్ళ ముఖమున మోటించి జేతులు- రెడ్డిగంబుగ గట్టు గట్టవలయు- నేత్రంబులంఖించి- సూత్రంబు కనుశించి- శ్రోత్రంబుతుదను దాజేరవలయు- అండపిండంబవల బ్రహ్మాండతుర్యమై- తుదకు తుర్యాతీతుడవగలయు- వున్న లెఖను బెంచి- అన్నిసున్నగదుంచి- హంసలో అయిక్యంబు

ఆవగవలయు - గీ॥ ఇట్లుజేసిన యిహాముష్మి కాఫలంబు - జిట్ట
చివరకుగలుగునూ బట్టుపడదు దుష్మ్రదలుజే కొలనులో -
ఝుంమ్మనంగ - గప్పలొటలొట బాకునే గనిపదీపూ - గావున

ఓవివేకాత్ములారా! యీయోగసాధనా సంపత్తియు
నెడు అద్వైతానంద పరిపూర్ణబోధినియను గ్రంథమునందు సాం
ఖ్యతారక అమనస్క పరిపూర్ణ భావములలో రెండవదియగు
తారకంబు సర్వంబునూ వ్రాసినాడ యికముందు - అమనస్క
భావంబు విస్తరించెద - యెట్లనగా—

కందార్థములు. అమనస్క భావము

కం॥ బయలే బ్రహ్మంబనుచును - బలవంతముగాను బల్కు
చుందురుధరలో - బయలేమి బ్రహ్మపథమును భయమెరిగియు
దాన్నినోదులూ - మదియే బ్రహ్మమురా - నొదలినతుదనూ - నది
యేబయలౌరా - విపరీతాముగ చపలా మొదలీ - మొదటిది
నెరిగీ కృపయుంచీగురూ నూనెపమెంచాకనుబల్కు - మదియే
బ్రహ్మముగా బల్కినాతుదనూ - నదియేబయలౌరా

కం॥ యెరిగెరుకను నొదలింపుము - యెరిగేదే యెరుకయను
నుచు - ఎంచుముధరపై - యెరిగినయెరుకను ద్రుంచుము, మిగి
లినమహాతత్వమందూ మునుగావలెనన్నా - మునిగినాక థను
మనుగావలెనన్నా మునిగీమిగిలినాకథనూ మనమూనావిడనాడీ -
నవిడీతన్నూ తానెతానై యున్నపుడూ - మునుగావలెనన్నా -
నిగినా కథనూ మనుగావలెనన్నా—

క౦॥ మొరిగెరుకను విడిపించుము – మొరిగెదే యెరుక యనుచు యప్పుడు మనసుకా – మెరిగిన యెరుకనుమార్చుము – మారిన మహాతత్వమందూ మునుగావలెనన్నా – మునిగినాకధనూ మునుగావలెనన్నా – మునిగిమిగిలినాకధనూ మనమూనావిక నాడీ – తనువిడితన్నా తానేతానై యున్నపుడూ మునుగావలెనన్నా – మునిగనాకధనూ మునుగావలెనన్నా

క౦॥ నీవును మరచినమరచును – నినుమరచిన నన్నుమరచు నిమిషములోనకా తాపులుమరచిన మనుజులు – బొములపాల్గారెజూడా – భావాములోనకా చూడాజూడా నీమామూ తోడక వేదాంతాశ్రీరాజా – పడికాపాటును మధ్య – కూడీ కుంభకమందూ – క్రీడింపాబడువాడూ – భావాములోనకా జూడాచూడా నీమాముతోడకా॥

క౦॥ మొదట చలము నెరింగించితి – తుదకును లేనెరుకనెల్ల పిడిపించితిగా – పదియారు పళిడిభావము – మదిలోనే మరలు కొన్నా – మార్గాముళ్ళకీ – మూతదీయుము అసలేవుళ్ళకీ – వాచామాగోచారుడైనా నీశునికృపనూ అభ్యాశీవై యుంటే అసలేవుళ్ళకానూ మార్గాముళ్ళకీ మూతదీయుము అసలేవుళ్ళకీ — గావున

ఓవివేకాత్ములారా! యీ అద్వైతానంద పరిపూర్ణ బోధినీ అను గ్రంథమునందు వ్రాయంబడిన సాంఖ్యతారక అమనస్క పరిపూర్ణ భావంబులలో మూడవదియగు అమనస్క

భావంబు సర్వంబును వ్రాసినాడను. యిక పరిపూర్ణభావంబు విస్తరింపబోవుచున్నాడను. ఎట్లనగా

పరిపూర్ణ భావము

గీ॥ వినుశిష్య పంచబంధములనియెడి భ్రమముళ్ళ వివర మూద్యంతముగా - వినజేశి, యెరుకకవ్వల వినజెప్పెద గురుని యాన నిక్కముగాగక అది యట్లనగా

వ॥ మాయపంచ బంధంబులలో నొకటి పూర్వజన్మంబనియు రెండవది మాతాపితృలనియు మూడవది యోనిసంభవంబనియు నాల్గవది పంచభూత యుక్తంబనియు అయిదవది పునర్జన్మంబనియు నొప్పెడి మాయయెరుకచే కల్పితంబైన - యీపంచ బంధంబులకు కట్టుబడి ప్రపంచంబున కర్తీతుండైన అచలగురు నెరుంగక జనన మరణంబులనే మహాప్రవాహంబు దాటుటకు శక్యంబుగాక మునుంగుచు దేలుచుందురు గావున నిన్నుపంచభూతవిముక్తునిగా జేశి నీకు పరిపూర్ణంబైన అఖండ తేజంబు నెరింగించెద గావున సావధానచిత్తుండవై వినుమని సద్గురుండు సచ్ఛిష్యునకు యుపదేశించి వెండియు నిట్లనియె.

శిష్యా - పూర్వజన్మ వృత్తాంతంబు జెప్పెద ఎట్లన గా

గీ॥ మునొక్కజన్మంబని - మాయనాన్న భ్రమపడుట - సర్వ ధర్మంబగునా - యన్నంగబడెను జూడను - సున్నసుమీ నిజమెరింగి జూచినపిదప ఎట్లనగా

గీ॥ మాయ లేని ముందు-మరియేమి లేదాయె- మాయచే సమస్తమాయగాని- మాయనరుఁబోధ-మాయయేగాకను- మాయకేవల బ్రహ్మమార్గమగునే॥ ఎట్లన్న—

గీ॥ మాయజగంబులన్నియును- మాయనరుల్ వృధి వ్యాధి- బోధముల్- మాయలనుండు చంద్రుడును మాయ మహోదధి మండలంబుఁగాఁ- మాయ గ్రహాదితారలును- మాయహిమాచలమాది దుర్గముల్- మాయ భవానిశంకరులు మాయగదా విధివిష్ణులాదిగాఁ॥ ఎట్లన్న—

సీ॥ వేదాగమములెల్ల- వెదకిచూచినమాయ- వేదశాస్త్రపురాణముల్ చదువుమాయ- సప్తబుధులుమాయ- సర్వేశ్వరుడుమాయ- మతములన్నియునుమాయ- మనసుమాయ- బ్రహ్మాండమునుమాయ ప్రణవాక్షరముమాయ- క్షరమక్షరము చరాచరముమాయ- కులగోత్రములుమాయ- గొప్పకొద్దులుమాయ- తల్లిదండ్రు లన్నదమ్ములునుమాయ॥ గీ॥ స్నానసంధ్యాది మంత్రముల్- జపతపంబు- అష్టవిధములయినయోగంబు యాదిగాను- యెంచిచూచినను మాయకు మించియున్న దొక్కటియునులేదు జగములో నిక్కముగనూ॥ యింకెట్లన్న. కీ॥ గాన మాయలోనుగలవారు మనుజన్మ యున్నదనుచు నీకు మెప్పుగాను- జెప్పి మంచిబుద్ధిజెరచి రింతేకాని- పూర్వజన్మమెల్ల పుణ్యపురుషా॥

గాన శిష్యా పూర్వజన్మంబనె వాక్యంబు భ్రమరూపమేగాని సత్యంబుకాదనిన శిష్యుండిట్లనియె.

గీ॥ గురువరమును లేకను- యే తెరగున యీజన్మము మ్మో
ధీజననుత- నింపరయగ వినుపింపగదే స్థిరముగ భక్తియును
గల్గి సేవింతుమిముఁగా॥

అనిన శ్రీగురుండు శిష్యా.

ఉ॥ అరయ స్వప్నాధ్యవస్తయం దద్భుతముగ దోచు దే
హంబు యెన్నన్నో దొడరిగాన వచ్చునంత్తనె మరియు 'నేవం
కకేగు నయ్యదియె మూలమది మూలమిదియె నమము॥
గాన శిష్యా:-గీ॥ వారలు తమరాజన్యం బాయూఢిగ గలదటంచు
యనృతంబులు నింపారగ బలికిరి గావున కూరిమితో జూపలేరు
గురుపుత్రనిధే॥

గాన యిక రెండవభంధం బెరింగిచెద ఎట్లనగా శిష్యా.

మ॥ జననీజనకుల భ్రమమే మనమున కత్యద్భుతముగ మరి
దోచుట ఆనందమును లేకయున్నదే యీతీరున గనుము ఘన
ము నదియును గాదే॥

ఎట్లనగా.

ఉ॥ వీరలె తలిదండ్రులుయని కోరిజనించితివో వారు గుర్తె
రిగి నినుఁ। గారణతతులనుగనిరా తీరెరుగవుగాన మాయ
దృష్టాంతరమే॥

గావున శిష్యా మజ్జననీజనకులని నీవెరింగివచ్చినదిగాదు
మత్పుత్రుండని జననీజనకులు యెరింగి దెచ్చుకున్నది కాదు అట్లా
యరింగియున్నయడల నీకు.

ఉ॥ కలిమికులంబు గోత్రమును-గౌరవముఁ । యతిశయము ఆదిగాఁగలుగు సమస్తసద్గుణమును కాయముఁగల్గిన వారిబిడ్డవై గలుగక-హీనమానవులగర్భంబులోబడి పంచలందు-వెంగలుడవైయుండనేల నటుగల్గఁడురె మును జ్ఞానముండినఁ॥ లేక జననీ జనకులు ఎఱింగిన యడల.

గీ॥ రూపురేఖ విలాసంబు రూఢిమెఱయ-దెలివిగల బిడ్డలను దాము దెచ్చుకొనక-మూఢులత్యంత మూఁగసమున్నతులగు-సుతులగాంతురే దెలసిన సూరిజనులు॥

వ॥ గావున యీమూలంబైనవిశ్వరూపిణియగు మాయచే కల్పితంబైన భ్రమరూపమేగాని సత్యంబుగాదనిన-శిష్యుండిట్లనియె॥ ఓనాయనా॥

మ॥ తల్లిదండ్రులుభువిలేక బుట్టుటయు-తథ్యంబైన నిర్బయలఁలోఫుల యిట్రదేహముఁబుట్టరాదె-యదనింపారగా నొకధనమై వెలయుం గారణమేమి దెల్పుమదివేట్కఁ బుట్టుల చూట్కలఁ వినగభావాభావ భిన్నంబులై-మాయఁ నెరుకనుద్భంచి చూచితినిగా మానింద్ర యాలింపవే॥

అనిన శిష్యునకు శ్రీగురుండిట్లనియె॥ శిష్యా॥

ఉ॥ మాయగాననిదియు- మరియొక్క యాదన-మగుచు వచ్చుపోవుట లుంతెడానిరాకపోకలు వేరుగాదు-బ్రహ్మడుకైన నాదు ముద్దులయ్య వినరా॥ కావున శిష్యా।

వ॥ యీపెనుమాయ అవశ్యంబగుకాలంబున - గృహారాగ - సర్వశల్యవ్యాఘ్ర భల్లూక - కూప తటాకమహాజాతులు సంబంధంబై యున్నలాగున - మనజననిజంకులుండి రేగాని మరి యేమియుఁ లేదు. గావున యిక అయోని సంభవవిచారణం బెఱింగించెద వినుమని శిష్యునకు శ్రీగురుండిట్లనియె.

గీ॥ గాధన యోనిజన్ముడవుగాన - నిజస్థితిగాన లేక - మద్భావమునఁ । జడత్వమగు బంధములఁ । దగచిక్కి చేలవై - జీవుడనంచు నీవిటుల - జింతలు యేల నీయాత్మలోపలఁ కేవల నిశ్వరాకృతినిగిల్కొను మంతటిలోన శిష్యుడా॥

గనక నీ వయోనిసంభవుడవేకాని యోనిసంభవుడవు కావు——యట్లనగా

॥ అరయుప్రజాపతులంట దరచినపుడెల్లను ఒక శిశువు తరింపలేదు - గావున నిది నమ్మరాదు - నిద్రవచ్చినపుడెల్ల కల వచ్చినదియే॥ యట్లనగా

గీ॥ స్వప్నకల్పితమే క్రియ జరుగు నెచటనుండి । నేతెంచి దృశ్యమై నెచటబోవు - అచటకది యోనిసంభవము యోని సంభవము దానిమూలాగ్రసరణి దెలియూ॥

యింకెట్లన్న॥ గీ॥ దృక్కగ గోచరమగు - పెంపెక్క చనెడు గర్భమునను పెరిగిన తనువు దిక్కునరాగనె యోనికి గృహ్యన జన్మించినదియుగాదు తలంపఁ॥ గావున.

వ॥ నట్టింట బుట్టెనవాఁడు వాకిట రాగానే
వాకిటబుట్టినవాఁడౌనా, గనుక నీవయోనిసంభవుఁడవేగాని
యోనిసంభవుఁడవుగావు- యిక పంచభూతంబులతో కలసియు
న్నాననే శోడశాక్షరీ వాక్యమున మహామంత్రంబున కావులే
యొసంగి। నాల్గవభాగము విస్తరించెద—యట్లనగా —శ్రీగు
గుండు—శిష్యా—

సీ॥ హాస్థిమాంసము చర్మమారోమనాథులు- నాదిలో
దెలసిన నవనిపాలు-మజ్జమూత్రము చమట మరిశుక్లరక్తముల్
దలపగానుదక భూతంబుపాలు- ఆకలిమైథునం బాలశ్యమా
దప్పినిద్ర అగ్నికిజెల్లు నిజముగాను- పరగుటముడుచుట స్థిర
మునడచుటనాల్గు టాదిప్రాణము మారుతముకుజెల్లు- ఆశభ
యమును లజ్జమాసిగ్గు మోహంబు- శబ్దనాకసముకుజెల్లుబోవు

గీ॥ గావున మిగిలినదేదో చూడు నిక్కముగనదియే। సర్వ
పరిపూర్ణభావమై సత్యముగుచు- దెలియునిర్భయులులో దానికి
వేరులేదు శోడశాక్షరి అర్థమిచ్చోటదెలియు॥
గానమూలములేక గుత్తైరి గేశరీరము యేమీలేదని సద్గురువా
క్యంబు సత్యంబుగా [illegible]చూచిన యీపంచభూతంబులు
విన్నంటలేదుగావున- యిక అయిదవబంధం బెరింగించెద యు
ట్లనినా శ్రీగురుండు— శిష్యా—

గీ॥ పరగుణశీలనాదు ఘనవాక్యమమోఘము రోసివిం
టివా పరమరహస్యమారు నిదిబట్టబయల్ సరిలేనిదీ। మహా

స్ఫురితనిరామయం నిజమపూర్ణము నామకళావివర్జితం బరు
దుగ క్రొమొక్కి వేడినను మహాత్ములు దెల్పరు దెల్పుమని వేడినన్॥
శిష్యపూర్ణుం డెట్లిదనిన॥

క౦॥ పుట్టుముగిట్టుము యొరులకా గొట్టదు మరిభక్తి గల్గినాని
యూడిన తా బెట్టను యింకొక్కటైనన్ ముట్టదు కోపంబుచేత
తిట్టిననైనన్ ఎట్లనగా

క౦॥ అమరదు భయములు తాఁగొని చమరదు సుజ్ఞాన
మునకు పిలువదు మదిలో వదరదు నట్టిట్టని తా కదలదు పెను
కట్టు కట్టువలె నా శిష్యా ॥ ఇం కెట్లన్న—

సీ॥ పూర్వజన్మమునను పుట్టుపోలిక లేదు మళ్లి జన్మార
ము వానియందు తల్లిదండ్రులు వేరు తర్కించి చూడంగ దాని
సంభవమనే యునికి లేదూ। నామరూపములేక సకలశాస్త్రంబులు
చదివిచూచినను నీవు సద్గురుండు మంచుకొనికింత యుక్తి శా
స్త్రంబులు పొందు జూడగ నీవు జై దుబయులు యనుచు గురుడు
దెల్పి విని శిష్యమార్గంబు పంచభూతములను పెంచుల దొక్క।
లోక భావిక ములల్లో జేరవి పో శిష్యా భ్రమముతోని నీవు
స్థిరముగనుండా

ఇం కెట్లనగా

కీర్తన—అటతాళం—బిళహరిరాగం.

యోగ్యముగానున్నదీ అంతటాను యేమారక యు
న్నదీ— యేదిగాకను యెరుకలేకను యేకమై తానున్న దెప్పుడు.

యుకు మరపుల భ్రాంతివిడచిన — యెరుగకనె యీ అచల మున్నది — యేమి॥

అండా పిండముగానిదీ — బ్రహ్మాండంబు నిండి వెల్గుచు నుండనీ ఖండఖండముగాక నెప్పుడు నిండుకొని నీలోను వెలుపల నుండు దహరముగాక యుండు దునది యేమనుచు జెప్పెదీ యేమిరా॥ నామరూపములేనిదీ — నేగిజూడ ప్రాపుగా నిలచున్నదీ — నామము నియమము లేక నిరామయముగ నిలచియున్నది, వ్యాపకము దాహకము లేకను జ్యోతిరూపముగాక యున్నదీ॥ యే॥

ఆదీ అంత్యముగానిదీ అనంత్రాపురమందూ అమరున్నదీ వాదభేదము లేక వెంకటచారిహృదయమునందు సతతము — నాదమోహమునందు లేకను పాదుకొని బ్రహ్మాండమంతదీ॥ యే॥

పుట్టుపోలిక లేదుగా బయలునయెరుకా పుట్టాలేదను చుంటిగా చుట్టునలెనన్నట్టిబయలును పుట్టినట్టుగ నెట్లుజెప్పుదు — నట్టెభ్రాంతి తేయనుచు చిట్టచివరకును శీతమ్మబల్కెనూ॥ యే॥

కీర్తన — కాంభోజిరాగం — అటతాళం

(1) అంతాటానిండ వ్యాపించియుండిన అచలా అనుభావాముసు గానరె॥ చెంతానున్నా పిల్లాగొల్లా వెదకీనా రీతీగా వెదకూచూ తానుందురే। చింతలేమియు లేక చూడుడి సంతతము ఒకరీతినుండెను స్వాంతముగ శోధించిచూచిన — చెంతనున్నది నిజముగానరే॥ అంతా॥

(2) ఆశాభ్రాంతులులేకా పాశాబంధముగాక అచలా మంతటనుండెనూ| లేశామై నాయనుకానిల్వాచోటును లేదాగి గానాకా శ్రీమూబొందెనూ॥ ఆశయును పాశముకు జిక్కక నిరాశవైనీ కావలివల—భాసురంబుగనుండుబట్టబయలు నెరు కయు జాడలేకనూ॥అంతా॥

(3) జ్ఞానా విజ్ఞానా ప్రజ్ఞానా బ్రహ్మముగాక నిర్గుణా మైయున్నదే| వర్గాలేమీాయు లేకానూదహారాముంరితి మహా స్ఫురితామైయున్నదే| నిరతమును తాపత్రయంబనుబంధమును వీరక్తి జెందని అంధులకు యీాసంధిదెలియక మందమతిచే దివాంధులైగదే॥అంతా॥

(4)అరమూరాలేకా యాఅనంత్రా పురామందూ|ఆర్యా లానగ విన్నదీ| స్థిరమైనాపూర్ణంబూ కొరతేమిలేకాను నిర్ త్తాముమదిగన్నదీ | విరివిగను గుంపర్ల పాటీ వెంకటార్యుల కృపనుగల్గిన—పరమభావము బట్టబయలున భ్రాంతివిడచినవారి కున్నదీ॥అంతా॥

(5) ఉరుతాగాముగ కేవల్యమున యంతో ప్రూహా చే తనుగన్నదీ నిరతాము పరతత్వా భావామందిన వారి కిది సులభామైయున్నదీ— సరగునను యీాతత్వమందున స్వాను భవమును దెలశిమెలగిన— అరమరలులేనట్టి ప్రత్తిపాటి యీా శితమ్మయున్నది॥ అంతా॥

కీర్తన ఆటతాళం శోకవిరాళి రాగం

(1) యేదానీదెల్పేదనమ్మా- ఆదీమధ్యాంతములు లేనీ
అచలా మాయమ్మా— దీని అంతూ దెలియగరాదే కోమ్మా
భేదావాదము లేకా మోదాముగా గూరూపాదామందియునిట్టి
బోధానందు మోదుమమ్మా॥ యేదా॥

(2) నాదీ మోపనుసందూ లేదే ఆది పాదూకొనంతాటా
బయలైయున్నాదే వాదూలాకిది యుందారాదే బూదీబూసుక
చాలా బోధాలు దెల్పేరూ యేదో యెక్కడనంచూ వెతకెదరూ
యిదీగాదే॥ ॥యేదా॥

(3) వున్నాదీపరిపూర్ణమూ యే యరుకాయచోటానూ
నిల్వాచోటూ లేదా యెయిన్నీ యుగిన యురుకామూ యేవున్నాదీ
తేనీదీ కన్నా గురువులా జేసున్నాగా జూచినావున్నాదేమా యే॥

(4) ఆనందాముగనిట్టి బాటా చాటూమా టేమీ
లేదూగా నధానిమిచ్చోటా వాటామైనట్టి యీ మాటా
అందామైనట్టియూ ఆనంతాపురమందూ వెంకటార్యులుచాలా
చెప్పేనీమాటా ॥యేదా॥

(5) నిరతాముగా రేపల్లేయందూ పరమభావాము గను
గోని భక్తిచేనుందూ స్థిరమైనా పదవీనేగందూ అందూ
యిందును యుందూ సందూ లేకను యచలామందూ నా శితమ్మా
అనుభవము జెందూ ॥యేదా॥

కీర్తన శ్రీరాగం ఆదితాళం

(1) అక్కా నేనేమానందూనే సద్గురునీకృపచే

క్కాని బోధావింటినీ నిక్కముగానూ వినుడీ మక్కువా తోనూదెల్పెద చోక్కమైనట్టీబోధకు చిక్కిసొక్కితీగదనే॥అ॥

(2) యంతానిదెల్పు దోయమ్మా నిజగురునీబోధా చింతాలులేవుగాదమ్మా భ్రాంతీయువిడచీ మీరలు శాంత్తాము గల్గిచూచిన అంతూదెలియాని బయులుచెంత్తానే వున్నాదమ్మా ॥అక్క॥

(3) కంటికీకానారాదంటా కొరతేమియులేక అంత్తాటా నిండీనాదంటా యింటాన వెంటన తాను వంటానఅంటుకయుండె అంటిఅంటాని పూర్ణామంతాటా వున్నాదంటా॥అక్కా॥

(4) సాధానలేవీగాదమ్మా యీబోధా వినిన బాధాలు లేవూగాదమ్మా। మోదాముగాను పెద్దలశేవాలుజేశి మీరలు యీదారీగనినా వారూ మేదిని మరలా రారూ॥అక్క॥

(5) ఆనంత్తపురమూనందూనా గుంపర్లాపాటి వెంకటాచార్యాలు దెల్పినా స్థిరమైన యిట్టీభావము నిరతాముకదలక చూచిన రేపల్లెపురమున ప్రత్తిపాటీ శీతమ్మయుగాకను॥అక్కా॥

కీర్తన జంఝూటిరాగం చాపుతాళం

(1) ఉపదేశంబనెవ్వారునొక్కటివున్నది చూడుము ఓరన్నా అపదేశంబును అడచిచూచిన నెపమేమియులేదో రన్నా

(2) కలవంటిదీ సంసారంబని కానకయుండిరి నరులన్నా పాలుమాలకీ కీలుదెలశితె పరమానందముర్రోరన్నా

(3) చావుపుటకలకు భ్రాంతిమూలమని సాధులుబల్కిరి ఓరన్నా నీవునేను లేకున్నది నిజమని నెరిగితిరుగరామాయన్నా॥

(4) సందియంబులూ సమశినచోటునసుఖదుఃఖంబూ లేదన్నా। కదలామెదలక సర్వంబున్నది కదుంమ్యాంబేటిరన్నా॥ (5) పట్టిప్రపంచము పొట్టనిచాలా ఘట్టిగబల్కరమూ యన్నాధిట్టమైనగురుబోధదెలిసి తెబట్టబయలు యిదిగనుమన్నా (6)అందముగా ఆనంతపురములో ఆర్యులకృపచగనుమన్నా యింధుధరను యావెంకటచార్యులు యుపముచే దెల్పిన మహిమన్నా॥ (7) కన్నది విన్నది రెండునుసున్నని తిన్నగబల్కరమాయన్నా యిపుడున్నది రేపల్లందున లేదని సీతమ్మన్నది స్థిరమన్నా॥ ఉపదేశంబని॥

మంగళహారతి— ఆటతాళం— అటాణ

(1) హారతీసద్గురూ బ్రోవుమా మంగళహారతి నిడుగో సద్గురూ బ్రోవుమా। వేరుగాకను పూర్ణమంతట స్ఫురితమై తానిలచియుండెను. స్థావరములేనట్టి యరుకను కావరంబను రస్ఫురంబుతో ॥హా॥

(2) వ్యూహాచేతను యిట్టిసూచన గాంచిస్థిరమై నట్టిపదవిని పొంచినెరుకను ద్రుంచినేవదిలించుకొని మేల్కాంచితహాహా॥హా॥

(3) పరమపదమను పళ్ళెరంబున యరుకయను కర్పూరజ్యోతిని అరమరలు లేకున్న యచలమునందునిలచిన పరమగురువరా ॥హా॥

(4) నిరతమును గుంపర్లపా టనవరతమును శ్రీవెంకటార్యులు అన్నిసున్నగ ద్రుంచిపూర్ణా అనుభవంబై యున్న గురువరా ॥హా॥

(5) సతతమును రేపల్లెపురమున పరమస్థితియును నెరుగుచుండిన పరగ ప్రత్తిపాటివంశమునందు సీతమ్మయను బ్రోచిన ॥ హారతీసద్గురూ—

యిది గద్య—

ఓవివేకాత్ములారా యీ అద్వైతానందపరిపూర్ణబోధినీ యను గ్రంధమునందు జెప్పంబడిన సాంఖ్యతారక అమనస్క పరిపూర్ణ ధ్యానంబులు నాలుగున్నూ సర్వంబునూ ముగిసినది.

సంపూర్ణము శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

ఆర్యులారా! శ్రీమదఖండ అచలపరిపూర్ణ స్వరూపులగు నెల్లూరుజిల్లా కావలితాలూకా అనంతపురము గ్రామనివాసులైన గుంపర్లపాటి శేషయాచార్యులవారి జ్యేష్ఠకుమారుడగు వెంకటాచార్యులుగారి ప్రియశిష్యులగు గుంటూరుజిల్లా రేపల్లె గ్రామనివాసులైన ప్రత్తిపాటి సూరయ్యగారి సుధర్మపత్నియగు సీతమ్మగారిచే రచియింపబడి ఆమెకు శిష్యులు బాపట్లతాలూకా విడుబ్రోలు గ్రామనివాసులైన అనుమాలశెట్టి మామయ్యగారి తృతీయకుమారుండునగు రంగయ్యగారున్నూ ముమ్మలనేని బూదెమ్మగారున్నూ వీర్ల ద్రవ్యసహాయముచే ముద్రింపబడియె.

యీగ్రంధము యెవరుచదివి దాని అనుభవంబు గ్రహించెదరో వారు సంసారమునకు పరమైన మార్గంబు బొందెదరు

తత్స బ్రహ్మార్పణమస్తు.

ఈపుస్తకము దొరకు స్థలము.—

హనుమాలశెట్టి రంగయ్యగారు,

నిడుబ్రోలు, (గుంటూరు జిల్లా.)

అనువారియొద్దను.